అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
# జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..
సంపుటి - 2 సంచిక -138 మంగళవారం 12 ఆగస్టు 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01
Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




తెలంగాణలో ఓటు చోరీపై జవాబివ్వాలి రాహుల్‌కు కెటిఆర్ డిమాండ్

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

# ఎం చేద్దాం ?

## సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ

### బిసి రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ



హైదరాబాద్,**ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృత్రంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ- నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

### ఐటి, స్పోర్ట్స్ బిల్లులకు సభ మద్దతు



న్యూఢిల్లీ, **ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** విపక్షాల నుంచి సర్‌పై నిరసనలు గందరగోళం నడుమనే లోక్‌సభలో సోమవారం మొత్తం నాలుగు కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. రెండు ఆదాయపు పన్ను పన్నుల వసూళ్లకు సంబంధించినవి, మరో రెండు క్రీడావిధానాల సంస్కరణల పరిధిలోకి వచ్చేవి. పన్నుల విధింపు సంబంధిత ఇన్‌కం టాక్స్ (నెంబరు 2) ,పన్నుల విధింపునకు సంబంధించిన టాక్సేషన్ లాస్ (సవరణ) బిల్లు ఇప్పుడు సభామోదం దక్కించుకున్నాయి. సోమవారం ఉదయం సభ ఆరంభం కాగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. మిగతాది 2లో...

# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

## రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం

### మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి

హైదరాబాద్ **ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు.
మిగతాది 2లో...



## 'పార్లమెంట్ టు ఈసీ'

# ర్యాలీ ఉద్రిక్తతం

- ఎంపిల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ
- ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు



న్యూఢిలీ**ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారుమిగతాది 2లో...



# అణు బెదిరింపులకు భయపడం


### అసిమ్ మునీర్ అణు వ్యాఖ్యలపై భారత్ ఘాటు స్పందన..

### అది వారికి పరిపాటేనని కౌంటర్

2లో.

# ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల

- మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం రిక్రూట్‌మెంట్
- అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులకు అందుబాటులో ఫలితాలు
- ఈ మేరకు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి. కృష్ణారెడ్డి వెల్లడి




2లో.

# 14న కరీంనగర్‌లో బిసి కదనభేరీ

### బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర

### -ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రులు



# జిల్లాల పేర్లు.. సరిహద్దుల మార్పు



- త్వరలోనే మంత్రుల కమిటీ చర్చ
- అభ్యంతరాలు మంత్రుల కమిటీ స్వీకరణ
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి



అమరావతి, **ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకునేందుకు.. సిద్ధం అయ్యింది. ఈ మేరకు రాష్ట్రంలో జిల్లాల పేర్లు మార్పు.. సరిహద్దుల మార్పులపై కసరత్తు చేస్తుంది. ఈనెల 13వ తేదీన మంత్రుల కమిటీ భేటి కానుంది. తాజాగా ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో జిల్లాల పునర్విభజనకు సంబంధించిన అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించడం, నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీని ఆదేశించారు.మిగతాది 2లో...

# కీలక ఆధారాలతో రెండో ఛార్జ్ షీట్

- ముగ్గురు నిందితుల పాత్రపై ఆధారాలను పొందుపరిచిన సిట్
- ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని వెల్లడి
- గత జులై 19న తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్



2లో.

# 14న కరీంనగర్‌లో బిసి కదనభేరీ

## బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర -ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రులు

కరీంనగర్,**ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):**
బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ ఆరోపించారు. బిసిలకు న్యాయం జరగాలంటే తమిళనాడు తరహాలో పోరాడాలని తాము కాంగ్రెస్‌కు సూచించినట్లు- చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్‌ఎస్ ఈనెల 14న కరీంనగర్‌లో 'బిసి కదనభేరి' పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సభకు సంబంధించిన సన్నాహక సమావేశం సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్‌ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. మంత్రి తలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ..అధికారంలోకి వస్తే బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని, ఏటా రూ.20 వేల కోట్లు- కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఇప్పుడు కేవలం ఓ తీర్మానం చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. కుల గణన, 42 శాతం రిజర్వేషన్ల అంశాలపై లోకసభ ఎన్నికలకు ముందు హడావిడి చేసి ఇప్పుడు ఏమీ చేయడం లేదని ఆరోపించారు.



సిఎం రేవంత్ రెడ్డి బిసిల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించవద్దని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎంఎల్‌ఎ గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పుడు మోసపూరిత నాటకాలు ఆడుతోందని విమర్శిం చారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ప్రధానిని, రాష్ట్రపతిని కలిసేందుకు ప్రయత్నించారా? అని ప్రశ్నించారు .వంద మంది ఎంపిలు ఉన్న కాంగ్రెస్ పార్లమెంట్‌లో ఈ అంశంపై ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. బిసిలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించింది, ఆర్‌టిసి ఛైర్మన్‌గా, హైదరాబాద్ మేయర్‌గా బిసిలకే అవకాశం ఇచ్చింది కెసిఆర్ అని గుర్తుచేశారు. మంత్రులుగా కూడా బిసిలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చింది గత ప్రభుత్వమేనని చెప్పారు. శాసనమండలిలో పక్ష నేత మధుసూదనచారి మాట్లాడుతూ.. బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌ఓ చేర్చడమే ఏ-కై-క మార్గమని చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివా స్ గౌడ్ మాట్లాడుతూ..42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి బిసిల సంఖ్యను తక్కువగా చూపారని విమ ర్శించారు. కేంద్రానికి పంపిన ఆర్డినెన్స్ ముసాయిదాలో రాజకీయ రిజర్వేషన్ల అంశం మా త్రమే ఉందని, విద్య, వైద్యం వంటి ఇతర రంగాలను కావాలనే విస్మరించారని ఆరోపించారు. సమావేశంలోఎంఎల్‌సిలు బండ ప్రకాష్, ఎల్. రమణ, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్, బిసి కమిషన్ మాజీ వకులాభరణం కష్ణమోహన్, జెడ్‌పి మాజీ ఛైర్‌పర్సన్లు తుల ఉమ, కనుమల్ల విజయ, దావ వసంత, మాజీ ఎంఎల్‌లు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఒడితెల సతీష్ బాబు, విద్యాసాగర్ రావు, కోరుకంటి చందర్, మాజీ ఎంఎల్‌సి నారదాసు లక్ష్మణ్‌రావు, నాయకులు బండ శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కరీంనరగర్ జిల్లా కేంద్రంలోని బిసి కదనభేరి సభ స్థలమైన మహాత్మాజ్యోతిబాపులే మైదానాన్ని నేతలు పరిశీలించారు.

# జిల్లాలపేర్లు.. సరిహద్దుల మార్పు?

(మొదటి పేజి తరువాయి)

ఈ నేపథ్యంలో ప్రజల నుండి వినతులకు ఆహ్వానిస్తున్నట్లు- మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అయితే.. ఈ పేర్ల మార్పుతో జిల్లాల సంఖ్య పెరుగుతుందనే చర్చ జరుగుతోంది. గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల పునఃవ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ.. పాటించకుండా అడ్డదిడ్డంగా చేశారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. కానీ ఇప్పుడు నియమనిబంధనలతో మేధావుల సూచనల మేరకు జిల్లాల పేర్ల మార్పు.. సరిహద్దుల మార్పులకు పూనుకున్నట్లు- తెలిపారు. జిల్లా పేర్లు మార్పు విషయంలో కొత్తగా ఏర్పాటు- చేస్తున్న జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ వివాదాలు తలెత్తాయని మంత్రి చెప్పుకొచ్చారు. జిల్లా, మండల, గ్రామాల పేర్లను మార్చాలంటూ.. వాటి సరిహద్దులు మార్చాలంటూ.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకున్నారని మంత్రి సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పరిష్కార మార్గాలను చూపేందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు- మరో ఆరుగురి మంత్రుల బృందంతో మంత్రుల కమిటీని కూటమి ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని గుర్తు చేశారు. కమిటీ- ఈనెల 13వ తేదీన మొదటిసారి సమావేశం కానున్నట్లు- పేర్కొన్నారు. కావున.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు.. జిల్లా, మండల, గ్రామాల పేర్లు మార్పు, సరిహద్దుల మార్పుపైన వారి వినతులను సచివాలయానికి వచ్చి జీవోఎం కమిటీకి సమర్పించవచ్చు అని వివరించారు. ఈ జీవోఎం కమిటీలో మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, నీటి వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నట్లు- మంత్రి అనగాని వివరించారు. ప్రతి ఒక్కరూ జిల్లాల పేర్ల మార్పు విషయంలో తమ వినతులను.. అభ్యంతరాలను కమిటీకి అందిచాలని సూచించారు. వినతులను పరిశీలించిన అనంతరం వాటి ఆధారంగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులకు కమిటీ చర్యలు తీసుకుంటుందని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

# అణు బెదిరింపులకు భయపడం

**అసిమ్ మునీర్ అణు వ్యాఖ్యలపై భారత్ ఘాటు స్పందన..**
**అది వారికి పరిపాటేనని కౌంటర్**

న్యూఢిల్లీ్,**ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):**
అమెరికా గడ్డపై నుంచి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ చేసిన అణు బెదిరింపులపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఇలాంటి అణు ప్రగల్భాలు పలకడం పాకిస్థాన్‌కు పరిపాటి అని, మిత్ర దేశం భూభాగం నుంచి ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం విచారకరమని సోమవారం భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోని టంపా నగరంలో పాకిస్థానీ సంతతి ప్రజలతో జరిగిన ఒక సమావేశంలో అసిమ్ మునీర్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. భవిష్యత్తులో భారత్‌తో యుద్ధం జరిగి, తమ దేశ మనుగడకే ముప్పు వాటిల్లితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. "మేము అణ్వస్త్ర దేశం. మేం మునిగిపోతున్నామని అనిపిస్తే, మాతో పాటు సగం ప్రపంచాన్ని తీసుకుపోతాం" అని మునీర్ హెచ్చరించినట్లు సమాచారం.ఈ వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. "ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యల విషయంలో అంతర్జాతీయ సమాజం తన సొంత నిర్ధారణకు రాగలదు. ఉగ్రవాద గ్రూపులతో అంటకాగే పాకిస్థాన్ సైన్యం చేతిలో అణ్వాయుధాల నియంత్రణ, భద్రత ఎంత వరకు పటిష్టంగా ఉందనే దానిపై ఉన్న సందేహాలను ఈ వ్యాఖ్యలు మరింత బలపరుస్తున్నాయి" అని విదేశాంగ శాఖ తెలిపింది. ఇలాంటి అణు బ్లాక్‌మెయిల్‌కు లొంగే ప్రసక్తే లేదని, దేశ జాతీయ భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భారత్ స్పష్టం చేసింది.మరోవైపు, పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఒక బాధ్యతారహిత దేశమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అమెరికా మద్దతు లభించినప్పుడల్లా పాకిస్థాన్ సైన్యం తన అసలు స్వరూపాన్ని బయటపెడుతుందని, ఇది ఎప్పటినుంచో జరుగుతున్నదేనని వ్యాఖ్యానించాయి. పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యం లేదని, అంతా సైన్యం నియంత్రణలోనే ఉందని ఈ వ్యాఖ్యలు నిరూపిస్తున్నాయని, ఆ దేశంలోని అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే నిజమైన ప్రమాదం ఉందని ఆ వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి.సింధు నది జలాలపై భారత్ ఏదైనా ఆనకట్ట నిర్మిస్తే, దానిని పది క్షిపణులతో ధ్వంసం చేస్తామని కూడా మునీర్ హెచ్చరించారు. తమ వద్ద క్షిపణుల కొరత లేదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

దేశంలో అమలులో ఉన్న ఆదాయపు పన్ను బిల్లు 1961 నాటి ఆదాయ పన్ను చట్టం నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఈ చట్టాన్ని సవరించి , సరైన విధంగా పటిష్టం చేసేందుకు ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లు తీసుకువచ్చారు.ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే పాత చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వస్తుంది. ఆదాయపు పన్ను చట్టం అంశాలను పరిశీలించేందుకు బిజెపి సీనియర్ ఎంపి బైజ్యనాథ్ పాండా సారధ్యంలో ఏర్పాటు- అయిన సెలెక్ట్ కమిటీ- సిఫార్సులను ఈ బిల్లులో పొందుపర్చారు. ఇక పన్నుల విధింపు సంబంధిత బిల్లు పన్నుల వ్యవస్థీకృత పద్ధతులలో మార్పునకు ఉద్దేశించింది. ఈ క్రమంలో ఈ ఏడాది తీసుకువచ్చిన ఫైనాన్స్ యాక్ట్‌ను కూడా సవరించడం జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఐటి బిల్లు 2025లో పలు మార్పులు చేర్పులను సెలెక్ట్ కమిటీ- సిఫార్సు చేసింది. ఇవి కూడా ఇప్పటి తాజా బిల్లులో చేరాయి. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్‌పై ప్రతిపక్షాలు సభలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాల దశలో గందరగోళం ఏర్పడిన దశలోనే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందినట్లు- సభాధ్యక్ష స్థానం నుంచి ప్రకటన వెలువడింది. ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అంతకు ముందటి చర్చ ప్రక్రియ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెన్ బిల్లును , నేషనల్ యాంటీ- డోపింగ్ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభ ఆమోదించింది. సర్‌పై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమనే ఈ బిల్లులు సభా సమ్మతి దక్కించుకుంది. స్వాతంత్యం÷-ర వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనుసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.

# కీలక ఆధారాలతో రెండో ఛార్జ్ షీట్

అమరావతి,**ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):**
ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. తాజాగా ఏసీబీ కోర్టులో 200 పేజీలతో కూడిన రెండో ఛార్జ్ షీట్ ను దాఖలు చేసింది. ఈ ఛార్జ్ షీట్ లో ముగ్గురు నిందితుల పాత్రపై కీలక ఆధారాలను సిట్ పొందుపరిచింది. బాలాజీ గోవిందప్ప, ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి పాత్రలను వివరించింది. ఈ ముగ్గురి కాల్ డేటా రికార్డు, గూగుల్ టేకౌట్, ల్యాప్ టాప్ లోని వివరాలను ఛార్జ్ షీట్ లో సిట్ అధికారులు పొందుపరిచారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని తెలిపారు. ముడుపులు ఎవరెవరి వద్ద నుంచి ఎంత తీసుకున్నారు? ఎవరెవరికి ఎంత చేరింది? అనే వివరాలను కూడా పేర్కొన్నారు. విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డిలతో ఈ ముగ్గురు ఫోన్ లో మాట్లాడిన వివరాలను కూడా సేకరించినట్టు తెలిపారు. లిక్కర్ సిండికేట్ సమావేశాలకు ధనుంజయ్ రెడ్డి పలుమార్లు హాజరయినట్టు గూగుల్ టేకౌట్ సాక్ష్యాలను అటాచ్ చేశారు. బినామీ పేర్లతో పెట్టుబడులు కూడా పెట్టారని సిట్ అధికారులు తేల్చారు. గత జులై 19న 305 పేజీలతో సిట్ అధికారులు తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల

## అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో వివరాలు

అమరావతి్,**ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. ఎపిలో ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామకానికి మెగా డీఎస్సీ నిర్వహించింది. మొత్తంగా 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు- పరీక్షలు నిర్వహించారు. ఏపీతో పాటు- తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు,
ఒడిశాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు- చేసి రెండు సెషన్లలో ఈ పరీక్షలను విజయవంతంగా ముగించారు. మెగా డీఎస్సీ పరీక్షలకు 92.90 శాతం మంది హాజరయ్యారు. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ ప్రక్రియ ద్వారా రూపొందించిన డీఎస్సీ తుది ఫలితాలను విడుదల చేసినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తుది ఫలితాలు, స్కోర్ కార్డులను పొందవచ్చు. టెట్ వివరాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారిక వెబ్‌సైట్‌లో హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే -టె-ట్ వివరాలు సరిచేసుకోవడానికి అవకాశం ఇవ్వడమైంది. ఈ అవకాశం రెండు రోజులు మాత్రమే ఉంటుందని కృష్ణారెడ్డి తెలిపారు.

# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచించ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్‌ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. ఢిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

(మొదటి పేజి తరువాయి)

పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు.పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే



అనుమతి లేదంటూ బారికేడ్ల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ, ఆహ్వానం



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు టౌన్ సీఐ కరుణాకర్ ఆహ్వానిస్తున్న దృశ్యం

**హుజురాబాద్/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ పట్టణంలోని స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రబోధా సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో టెట్రా స్కూల్ ఆవరణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆగస్టు నెల శనివారం 16 వ తేది వరకు శ్రీకృష్ణుని పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అనంతరం 19వ తేదీ మంగళవారం రోజున ఊరేగింపు నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు. ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ ఆవిష్కరించడం జరిగినది. కమిటీ నిర్వాహకులు సభ్యులు అందరూ కలసి వారిని ముఖ్య అతిథిలుగా రావాల్సిందిగా కోరారు. అనంతరం రమ్మని ఆహ్వానించడం ఆహ్వాన పత్రికల అందించి ఆ హ్వానం పలకడం జరిగిందనీ వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి,సభ్యులు సతీష్ చారి, గోపికృష్ణ, తిరుపతి, సంతోష్, శ్రీదేవి, రాధిక, పాల్గొన్నారు

## విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలి

**రాయపర్తి/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):**



విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు,సృజనాత్మక బోధన నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి కృత్యా మేళ లు ఉపయోగపడతాయని మండల విద్య శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కృత్య మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్య శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలను మెరుగుపరచడానికి కృత్యా మేళలు ఉపయోగపడుతాయనీ చెప్పారు.కృత్యా మేళలోని ఉత్తమ ఎగ్జిబిట్స్ లకు అవార్డులు పొందిన పొందిన ఉపాధ్యాయులు తెలుగు విభాగంలో ప్రథమ బహుమతి స్వాతి,ద్వితీయ బహుమతి దయా,గణితం విభాగంలో ప్రథమ బహుమతి నవమణి,ద్వితీయ బహుమతి రాజ్ కుమార్,ఇంగ్లీష్ విభాగంలో ప్రథమ బహుమతి సౌఖత్ ఆరా,ద్వితీయ బహుమతి కరుణ,సైన్స్ విభాగంలో ప్రథమ బహుమతి పి పద్మావతి,ద్వితీయ బహుమతి జి వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, ఉపాధ్యాయులు సురేందర్,ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన జూనియర్ భవన నిర్మాణం చేపట్టాలి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ సత్య శారద కి వినతిపత్రం

**నర్సంపేట/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):**



విద్యార్థి సంఘాల నాయకులు బోట్ల నరేష్, కాడపాక రాజేందర్, శనిగరపు రాజేంద్రప్రసాద్, మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట పట్టణ పరిధిలో ద్వారక పేట రోడ్డులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నర్సంపేట డివిజన్ పరిధిలోని వివిధ మండలాలలోని విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్మిషన్ కోసం ప్రభుత్వ కళాశాలలో చేరగా అట్టి విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో కురిసిన వర్షాల వలన భవనం శిథిల అవస్థలో ఉండడంతో తరగతి గదుల్లో ఎప్పుడు ఏ విద్యార్థి పై పెచ్చులు ఊడి పడతాయో భయంతో తరగతులు పరిస్థితి నెలకొందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కి వివరించడం జరిగింది. ఈ సమస్యపై స్పందించి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా నూతన భవనానికి నిధులు కేటాయించి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు.

## విద్యార్థులకు నలిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ





**కల్లూరు/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** పట్టణ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నలిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ చౌదరి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో ఎ యం సి చైర్మన్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పై నిలుపురుగులు అనేక దుష్ప్రభావం కలిగిస్తాయని,ముఖ్యంగా రక్తహీనత, కడుపునొప్పి, చదువు పైన శ్రద్ధ పెట్టలేకపోవుట వంటి సమస్యలు తలెత్తుతాయని అన్నారు.వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండుసార్లు నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని,దీనితో పాటు చేతి గోర్లు కత్తిరించుకొనుట,ఆరు బయట మల విసర్జన చేయకపోవడం,భోజనానికి ముందు,టాయిలెట్ ఉపయోగించిన పిదప చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవ డం వంటివి నులిపురుగుల సమస్యను తగ్గిస్తాయని, అన్నారు.ఈరోజు మాత్రలు వేసుకొని పిల్లలకు తిరిగి ఈనెల 18 వ తేదీ వేస్తామని అన్నారు.యం.ఈ.వో పత్తిపాటి నివేదిత మాట్లాడుతూపిల్లల హాజరు శాతాన్ని మెరుగుపరచడంలో ఈ డి వార్మింగ్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, పెద్దలు,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలేరు ప్రజలకు వరంలా సీఎంఆర్ఎఫ్ చెక్కులు

### తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం బ్యూరో/ఆగస్టు11(జర్నలిస్టు వార్త):** పాలేరు ప్రజలకు వరంలా సీఎంఆర్ఎఫ్ చెక్కులు లని తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు.

పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సోమవారం చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రతి నెలా పాలేరు నియోజకవర్గానికి చెందిన 400 మందికి పైగా లబ్ధిదారులకు రూ. ఒక కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి పొంగులేటి చొరవతో వస్తున్నాయన్నారు. అందులో భాగంగా భాగంగా ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 94మంది లబ్ధిదారులకు సుమారు రూ. 31 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తోందని ఆయన అన్నారు.సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారుల కళ్లల్లో ఆనందభాష్పాలు కమ్ముకున్నాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అండగా నిలిచిందని భావోద్వేగంతో తెలిపారు.

## మోడీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు కల్పించాలి

### - బిజెపి రాయపర్తి మండల అధ్యక్షులు నూనె అనిల్

**రాయపర్తి/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బీజేపీ మండల అధ్యక్షుడు నూనె అనిల్ అన్నారు.మహా సంపార్క్ అభియాన్ ఇంటింటికీ ఘర్ ఘర్ బీజేపీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 'మహా సంపర్క్ అభియాన్' ఇంటింటికి ఘర్ ఘర్ బిజెపి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి బిజెపి- ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిందని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రధాని సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే 'ఘర్ ఘర్ బిజెపి' ముఖ్య ఉద్దేశమన్నారు. బిజెపి ఆధ్వర్యంలో మహా సంపర్క్



అభియాన్ విస్తృత కార్యక్రమమని, ఇది కేవలం ఓ ప్రచార కార్యక్రమం కాదని, స్థానిక సంస్థల విజయం సాధించడానికి, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు పార్టీని సంసిద్ధం చేయడానికి చేపట్టిన కార్యాచరణ అని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళబోతున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రతి బూత్ కమిటీ అధ్యక్షుడు కనీసం 100 ఇండ్లను సందర్శించి, ప్రధాని మోదీ సందేశం అందించాలనన్నారు. మోదీ మిమ్మల్ని ఆశీర్వదించమని పంపారు" అనే భావనతో ప్రచారం చేపట్టాలని సూచించారు. ఇది కేవలం ఓ ప్రచారం కాదని, ప్రస్తుత కాంగ్రెస్, గత బీఆర్ఎస్ ప్రభుత్వాల అవినీతి పాలనను ప్రజల్లో బహిర్గతం చేసేలా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలను మేల్కొల్పేలా.. ప్రజల నుంచి ఆ పార్టీలపై ధిక్కారం వెల్లువెత్తేలా చేసే ఉద్యమం అన్నారు.

"గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం" అనే నినాదంతో ప్రతి గ్రామాన్ని చేరు కోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్లకొండ రవి, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్,మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల అనిల్,మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్,యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెంద్యాల గణేష్,మండల ఉపాధ్యక్షులు చిర్ర నాగరాజు గౌడ్,యువమోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్,బిజెపి మండల నాయకులు సురేష్ నాయక్,రసాల రాకేష్ యాదవ్,జక్కుల సందీప్ యాదవ్,నరేష్,రాకేష్,సిద్దు తదితరులు పాల్గొన్నారు

## మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలు, పరువు హత్యలను నివారించాలి.


### -పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ.

**బయ్యారం/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** పిఓడబ్ల్యూ ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో దేశ వ్యాప్తంగా,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అనేక కార్యక్రమాల గురించి చర్చించి,భవిష్యత్ నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశ అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో రాష్ట్ర అధ్యక్షులు అనసూయ,ప్రధాన కార్యదర్శి అందె మంగ మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింస దౌర్జన్యాలు ,పరువు హత్యలు పెరిగిపోయాయని, కర్ణాటకలోని ధర్మస్థలలో వందలాది మహిళలను హత్యలు చేసిఖననం చేసిన విషయాలలో సత్యాలను వెలికి తీసి దోషులను శిక్షించాల్సిందిగా,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను




డిమాండ్ చేశారు.అడపాదడపా జరిగే చిన్నా చితకా విషయాలపై గొంతు చించుకొనే సోకాల్డ్ హిందూ భక్తులు ధర్మస్థల దుర్మార్గంపై నోరు మెదపటం లేదన్నారు.దేశ చరిత్రలోనే మునుపెన్నడూ జరగనంతటి ఘోరం ధర్మస్థల ఘటన ద్వారా బయటపడినా ప్రభుత్వాలు తగిన విధంగా స్పందించటంలేదని అన్నారు. ధర్మస్థల అత్యాచారాలు,హత్యలపై సమగ్ర విచారణ జరిపి దోషులను బయటకు లాగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు.మహిళల స్వయం నిర్ణయాధికార హక్కుపై వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని,ఈ విషయంలో మహిళలకు, కుటుంబాలకు అవగాహన కల్పించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం హయాంలో వ్యవస్థీకృతమైన పితృస్వామిక భావజాలాన్ని వ్యతిరేకిస్తూ మహిళలను స్వేచ్ఛగా, స్వతంత్రంగా,ఆర్థిక స్వావలంబనతో జీవించే అవకాశాలను కల్పించాలని, భారత రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ హక్కు,జీవించే హక్కులను పరిరక్షించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జాతీయ అధ్యక్షులు జి.ఝాన్సీ,పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకులు ఊకే పద్మ,తిరుపతమ్మ, ఆర్.సీత, అనురాధ,ఎండి కవిత, నర్సమ్మ,లక్ష్మమ్మ, జానకి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆశీర్వదించిన జర్నలిస్ట్ వార్త ఖమ్మం బ్యూరో



**తల్లాడ/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో, గొల్లమందల ప్రేమ కుమార్, కుమారుడు కుమార్తె ఓని పంచకట్టు అలంకరణ ఫంక్షన్లో ఆశీర్వదించిన జర్నలిస్టు వార్త ఖమ్మం బ్యూరో నార పోగు ప్రసాద్ , విలేకరులు మిత్రులు పిల్లల్ని నిండు మనసుతో ఆశీర్వదించి దీవించారు, ఈ కార్యక్రమంలో బోనాసి శ్రీనివాసరావు ,రేగళ్ల శ్రీనివాసరావు, కుటుంబరావు నల్లగట్ల శ్రీనివాసరావు, తదితరులు చిన్నారులను ఆశీర్వదించారు

# ఘనంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి జన్మదిన వేడుకలు






**తల్లాడ/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలను సోమవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాముతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు కె.వి, తుమ్మలపల్లి రమేష్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువకులు ఉత్సాహంగా రక్తాన్ని దానం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ,రాయల రాము మాట్లాడుతూ తల సేమియా బాధితులు రక్తం లేక అనేక అవస్థలు పడుతున్నారని, ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి, గణేశుల రవి, అయినాల నరసింహారావు, పొట్రు శరత్ బాబు,మూకర ప్రసాద్, బండి బాలసౌరి, పస్తం మద్దిరామయ్య, గుజ్జర్లపూడి చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేసిన జక్కంపూడి కిషోర్





**తల్లాడ/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):ఎ** తల్లాడ మండల బిల్లుపాడు గ్రామంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ జన్మదిన సందర్భంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సోమవారం నోట్ బుక్స్ అండ్ పెన్స్ అందించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని తమ పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. సమాజంలో చదువుకున్న విద్యార్థులకు మంచి పేరు ఉందని విద్యార్థులంతా కలిసికట్టుగా ఉండి మంచిగా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతి రెడ్డి, దీవె ల కృష్ణయ్య ,సామినేని రామ్ అప్పారావు మాజీ సర్పంచ్,బొడ్డు వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు రామకృష్ణ, మీర్జా, నాగులు మీరా, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ బత్తుల రామదాసు, జక్కంపూడి రమేష్ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జక్కంపూడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పుట్టినరోజు వేడుకలు

**-పేరువంచ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కీసర రవీందర్ రెడ్డి, కీసర మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో.**







**కల్లూరు/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు మండలం పరిధి పేరువంచ గ్రామ పంచాయితీ లో గల ప్రాథమిక ఉన్నత పాఠశాల ల్లో
సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కీసర రవీందర్ రెడ్డి, కీసర మోహన్ రెడ్డి, కీసర మధుసూదన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు మరియు స్వీట్ లు,బిస్కెట్, చాక్లెట్ లు అందించారు.ఈ సందర్భంగా కీసర మోహన్ రెడ్డి మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు నాడు ఎలాంటి హంగు ఆర్భాటాలకు వెళ్లకుండా ఇలా పిల్లలకు ఉపయోగ పడే నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేయడం అనేది చాలా ఆనందించదగ్గ విషయం అని,స్థానిక ఎమ్మెల్యే రాగమయి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కీసర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సూచనలు మేరకు ఎటువంటి హంగులు లేకుండా దేవాలయం లాంటి పాఠశాల లో విద్యార్థులకు ఉపయోగ పడే నోట్ పుస్తకాలు,పెన్నులు పంపిణీ చెయ్యడం తో పెద్దల కు పిల్లలకు స్ఫూర్తి దాయకంగా ఉంటుంది అని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కీసర శ్రీనివాస్ రెడ్డి, వణుకూరి ప్రభాకర్ రెడ్డి, యలమరెడ్డి రంగా రెడ్డి,జోనబోయిన గోపాల్ రావు, పాశం అప్పయ్య, గాదె కిరణ్,మెంతుల అనిల్, కొండపల్లి మురళి,ఉబ్బన సుధాకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగాపై బిజెపి మండల స్థాయి సమావేశం.





**బయ్యారం/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో హర్ ఘర్ తిరంగాపై మండల స్థాయి కార్యశాల కార్యక్రమాన్ని. సోమవారం నిర్వహించారు.మండల బీజేపీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది . కార్యక్రమం నాకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి భూక్యా శ్రీనివాస్ హాజరై, కార్యశాలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యకర్తలు ప్రజలతో కలిసి హర్ ఘర్ తిరంగ యాత్ర కార్యక్రమాలను నిర్వహిస్తూ దేశ సమైక్యత, సమగ్రతకోసం ప్రతిజ్ఞ చేయాలన్నారు.భారత ప్రధాని నరేంద్రమోడి దృఢమైన సంకల్పం,నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల దగ్గెర్య సాహసాలు, దేశ ప్రజల ఉమ్మడిఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందని అన్నారు.
ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు వన్నం రామారావు మాట్లాడుతూ మోడీ బలమైన నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ అఖండ విజయం తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకంతో దేశభక్తి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.హర్ ఘర్ తిరంగా అభియాన్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని పేద, ధనిక, చిన్న, పెద్ద అనే తేడాలేకుండాప్రతీ ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలన్నారు.త్రివర్ణపతాకం మనల్ని ఐక్యంగా కలిపి ఉంచుతుందని పేర్కొన్నారు.మన భద్రతబలగాలను ప్రశంశిస్తూ బలిదానాలమైన సామగ్రి ఆయుధ ప్లకార్డులు ప్రదర్శించలన్నారు.తిరంగ ర్యాలీలు నిర్వహించలన్నారు.అలాగే స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించలన్నారు. ఈ కార్యక్రమంలో ఊకె రామ్మూర్తి,కురియాల చంద్రయ్య,దెరంగుల రాంబాబు, జెగ్రిపోతుల శ్రీనివాస్,మోకాళ్ళ విశవేశ్వరరావు,మేడి ఉపేంద్ర,బిజ్జా కనకయ్య, గాంధీ,మందుల వెంకటనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ఉచిత విద్య అవకాశం

**-నర్సంపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్**




**నర్సంపేట/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** గిరిజన విద్యార్థులకు ఉచితంగా డిగ్రీ విద్యను అందించనున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ప్రకటించింది విద్యలో వెనుకబడిన ఆదివాసి విద్యార్థుల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గంట చక్రపాణి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మరియు కోఆర్డినేటర్ డాక్టర్ వి పూర్ణచందర్ సోమవారం సమావేశంలో ఒక ప్రకటన తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సాధారణంగా డిగ్రీ కోర్సు ఫీజు రూపాయలు 3200 ఉండగా. గిరిజన విద్యార్థులు భారం కాకూడదని కేవలం 500 రూపాయలకు నామమాత్రంగా ఫీజుతోనే అడ్మిషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సర ప్రవేశానికి విద్యార్హత రెగ్యులర్ ఇంటర్మీడియట్. ఓపెన్ ఇంటర్ రెండు సంవత్సరాల ఐటిఐ. డిప్లమా పూర్తి చేసిన వారు అర్హులు ఫీజులు ఆన్లైన్ ద్వారా చెల్లించాలని వివరాలకు. 7382929577 నంబరును సంప్రదించాలని సూచించారు దరఖాస్తు చివరి తేదీ ఈ నెల 13 చివరి తేదీగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది. కే నరేష్. బి శివ. కౌన్సిలర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి.

**-సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి.**

**- జిల్లా యూత్ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి.**



**బయ్యారం/ఆగస్టు11 (జర్నలిస్ట్ వార్త):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి అన్నారు.సోమవారం వారు మాట్లాడుతు ప్రజా ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు గడపగడపకు వివరించాలని అన్నారు బిఆర్ఎస్ బిజెపిలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడంతోనే ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నా మన్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

# 108 అంబులెన్స్‌లో ప్రసవం.

**తల్లి,బిడ్డ క్షేమం.**





**బయ్యారం/ఆగస్టు11 (జర్నలిస్ట్ వార్త):**మండలం లోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఎన్.నవిత (25) అనే గర్భిణి 108 అంబులెన్స్ లో ప్రసవించింది. సోమవారం ఉదయం నవిత కు పురిటనొప్పులు రాగా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న 108 బయ్యారం సిబ్బంది ఈఎంటీ చందా గర్భిణిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా పురిటినొప్పులు తీవ్రమయ్యాయి.వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందించి, వారి సూచనల మేరకు 108 వాహనంలో ప్రసవం జరిపించగా మగబిడ్డకు జన్మనిచ్చింది.తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండగా మెరుగైన వైద్య సేవల కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రి కి తరలించారు.అత్యవసర సమయంలో అప్రమత్తంగా వ్యవహరించిన 108 సిబ్బంది ఈఎంటీ చందా, పైలట్ నెహ్రూ ను 108 జిల్లా మేనేజర్ బత్తిని మహేష్, ప్రోగ్రాం మేనేజర్ శివ కుమార్ అభినందించారు.ఎ

# విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ.



**వర్ధన్నపేట/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేసినట్లు పల్లె దావాఖన వైద్యురాలు నేహా ఫాతిమా తెలిపారు. ఈ సందర్భంగా ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు అల్బెండజోల్ టాబ్లెట్లను పిల్లలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శానిటేషన్, వ్యక్తిగత శుభ్రత చేతులు కడగడం, పరి శుభ్రమైన ఆహారం, మంచినీరు వాడకం లాంటి ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యులా బ్యాట్రిస్, రాజకుమారి, రహీం , శ్రీనివాస్, గాయాల సుమన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లూరు లో ఘనంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు



**కల్లూరు/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** పట్టణ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా మండల వ్యవసాయం మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ యం సి చైర్మన్ మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు నాడున ఎలాంటి హంగు ఆర్భాటాలకు వెళ్లకుండా ఇలా పిల్లలకు పనికొచ్చేటటువంటి నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళు పంపిణీ చేయడం అనేది చాలా ఆనందించ దగ్గ విషయం అని ఎమ్మెల్యే ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేసి ఇలాంటి జన్మదిన వేడుకలు మీరు మరెన్నో జరుపుకోవాలని సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు అందరి ఆశీస్సులు మీ పై ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో మీరెన్నో పదవులు ఆకాంక్షించి ఉన్నతమైన శిఖరాలను ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి నీవేధిత, ఉపాధ్యాయులు, పీ.ఈ.టీ వీరారాఘవయ్య, కాంగ్రెస్ మండల నాయకులు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యం బాబు,బాగం ప్రభాకర్ చౌదరి,ఆళ్లకుంట నరసింహారావు,దారా రంగా, భైర్ల కాంతారావు, తోట సుబ్బారావు,శ్రీనివాసరావు మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నమూనా ఇల్లును పరిశీలించిన ఐఏఎస్ అధికారి గౌతమ్




**హనుమకొండ బ్యూరో/ధర్మసాగర్ ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న ఇందిరమ్మ నమూనా ఇల్లును సోమవారం హౌసింగ్ ఐఏఎస్ తెలంగాణ ఎండి వి.పి గౌతం పరిశీలించారు. మండలంలోని ఇందిరమ్మ ఇండ్లు యొక్క ప్రగతి గురించి ఏ ఈ సుష్మా గారిని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇండ్లు మరియు పేమెంట్స్ పూర్తి చేయవలసినదిగా సూచనలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో హౌసింగ్ పీడీ సిద్దార్థ్, డి ఈ రవీందర్, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎం పి ఓ అఫ్జల్ తదితరు పాల్గొన్నారు.

# టిఎంజెఎఫ్ రాష్ట్ర 2వ మహాసభను విజయవంతం చేయ్యాలి

## -టిఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లెపాక రాజేష్



**హనుమకొండ బ్యూరో/ధర్మసాగర్ ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** ఈ నెల 12న (నేడు) హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరగబోయే తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ (టిఎంజెఎఫ్) రాష్ట్ర 2వ మహాసభను అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బొల్లెపాక రాజేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ%ూ% మాదిగ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, సంఘ బలపాటుకు ఈ మహాసభ కీలకమని పేర్కొన్నారు. జర్నలిస్టుల వృత్తి సమస్యలు, మాదిగ కమ్యూనిటీకి సంబంధించిన హక్కులు, సమస్యల పరిష్కారానికి టిఎంజెఎఫ్ నిరంతర కృషి చేస్తుందని రాజేష్ స్పష్టం చేశారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా ఈ మహాసభ చారిత్రాత్మక నిర్ణయాలకు వేదికవుతుందని ఆయన తెలిపారు. ప్రతి సభ్యుడు, మద్దతుదారుడు చురుకుగా పాల్గొని, ఈ మహాసభను విజయవంతం చేసి సంఘ బలాన్ని మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు.

# వ్యవసాయ రంగాన్ని పరిశ్రమ రంగంగా గుర్తించాలి

## -ప్రతి నిరుపేద కుటుంబానికి ఒక ఎకరం భూమి ఇవ్వాలి

## -పంటలకు మద్దతు ధర ప్రకటించాలి -నేదునూరి జ్యోతి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు



**హనుమకొండ బ్యూరో/ఆగస్టు11హసన్ పర్తి (జర్నలిస్ట్ వార్త):** దేశ వ్యవసాయ రంగాన్ని పరిశ్రమరంగంగా గుర్తించి వ్యవసాయము పశుపోషణ ఆహార అభివృద్ధి పంటలను ప్రోత్సహించడం ద్వారా ప్రజల్ని ఆకలి చావుల నుండి రక్షించడం రైతు కుటుంబాల్ని కాపాడుకోవడం నేటి ప్రభుత్వాల ఆవశ్యకత అని నేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అన్నారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి గ్రామంలో సోమవారం రోజున మెట్టు శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది ముఖ్య అతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ దేశంలో భూ సంపద 80 కోట్ల ఎకరాలుగా ఉందని 50 కోట్ల ఎకరాల భూమి సాగుకు అనుకూలంగా ఉందని కానీ 35 కోట్ల ఎకరాలలో మాత్రమే సాగు కొనసాగుతుందని ఇంకా 15 కోట్ల ఎకరాల భూమిని సాగులోకి తీసుకొచ్చి భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఒక ఎకరం సాగు భూమి ఇవ్వాలని డిమాండ్ చేసినారు రైతు వ్యతిరేక చట్టాల్ని తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వాన్ని రైతు ఉద్యమం తీవ్రతరం చేయడంతో నల్ల చట్టాలు వెనక్కి తీసుకోక తప్ప లేదన్నారు. ఎమ్మెస్ స్వామినాథన్ కమిషన్ కోనేరు రంగారావు కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేసి సాగు భూమిలో సాగుతున్న అసమానతలను భూ పంపిణీ చేసి తగ్గించాలన్నారు. రైతు పంటలకు కనీస మద్దతు ధర పెట్టుబడికి అయిన ఖర్చుకు 50 శాతం కలిపి ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ చెప్పిందని గుర్తు చేశారు వ్యవసాయ రంగ అభివృద్ధి కొరకు గిట్టుబాటు ధరల కొరకు కేంద్ర ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలతో ధరల నియంత్రణానిధిని ఏర్పాటు చేయాలన్నారు. పారిశ్రామికవేత్తలకు బ్యాంకు లోన్లు భూమి కరెంటు ఇస్తున్న మాదిరిగానే రైతాంగానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సబ్సిడీ విత్తనాలు ఉచిత కరెంటు ఆహార పంటలను ప్రోత్సహించడం ద్వారా అందరికీ ఆహారాన్ని అందించవచ్చు అన్నారు అన్నం పెట్టి రైతన్న అర్ధాకలితో ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదని దోపిడీ పాలకులపై పోరాడాలని పిలుపునిచ్చారు అనంతరం %జూ×% జిల్లా కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి హసన్ పర్తి మండల కార్యదర్శి మాట్లాడుతూ నష్ట నివారణకు రైతు పంటల బీమా పథకం ద్వారా 30 రోజుల్లో పరిహారం అందించాలన్నారు వ్యవసాయ ఉత్పత్తులపై జీఎస్టీ రద్దు చేయాలన్నారు జల్ జంగల్ జమీన్ కై ఆదివాసులు పోరాడుతున్నారని వారికి పట్టా పాసుబుక్కులు ఇచ్చి ఆదుకోవాలని మనభూమి మన రాజ్యం ఆదివాసులకు అందాలన్నారు తెలంగాణ రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ నాలుగవ మహాసభ వాల్ పోస్టర్స్ ను కరపత్రాలను ఆవిష్కరించడం జరిగినది ఈనెల 20. 21 ,22 తేదీలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలో జరుగు మహాసభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాంపల్లి లక్ష్మయ్య కల్వచర్ల వెంకటేశ్వర్లు గడ్డం చంద్రమౌళి టి రాజేందర్ వై రాములు ఈ రామచందర్ పోగుల ఐలయ్య జన్ను మల్లేశం బి నవీన్ లక్ష్మీనారాయణ యాట కాయల భరత్ మల్లేష్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# ఫీవర్ కేసులు గుర్తింపు సర్వే

## ఖమ్మం జిల్లా ఇ మ్మునైజేషన్ అధికారి డాక్టర్ చందు నాయక్

**తల్లాడ/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** ఫీవర్ కేసులు గుర్తింపు సర్వే లోఖమ్మం జిల్లా ఇ మ్మునైజేషన్ అధికారి డాక్టర్ చందు నాయక్ సోమవారం పాల్గొన్నారు. తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించారు. బిల్లుపాడు గ్రామంలో జరుగుతున్న ఫీవర్ కేసుల గుర్తింపు సర్వే కార్యక్రమంలో పరిశీలించారు. తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాల నందు నేషనల్ డి వార్మింగ్ కార్యక్రమంను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ కే ప్రత్యూష ప్రారంభించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులుపురుగుల నివారణ మందు



అయినా ఆల్బెండజోల్ మాత్రను మింగించడం జరిగినది ఈ సందర్భంగా పిల్లలకు వ్యక్తిగత పరిశు భ్రత గురించి పరిసరాల పరిశుభ్రత గురించి



వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, కమల ఝాన్సీ లక్ష్మి భద్రమ్మ, ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ నవ్య శ్రీ సూపర్వైజర్స్ రాజా రాణి ,సత్యవతి, పల్లె దవాఖాన వైద్యులు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# 19న ఛలో వర్ధన్నపేట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## కట్ల రాజశేఖర్ మాదిగ - ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు

**వర్ధన్నపేట/ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** 19న ఛలో వర్ధన్నపేట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ అన్నారు. సోమవారం వర్ధన్నపేట నియోజక వర్గ కేంద్రం వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నియోజక వర్గ సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షత నిర్వహించగ ముఖ్య అతిథులుగా డా.వై కే విశ్వనాథ్ మాదిగ ఎంఎస్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, వరంగల్ , హన్మకొండ , జనగామ జిల్లాల ఇంచార్జ్ ,వంగూరి ఆనందరావు మాదిగ ఎం ఎస్ పి జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి, కందుకూరి సోమన్న మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు హాజరై మాట్లాడుతూ స్థానిక వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నియోజకవర్గ నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి రాకముందు వృద్ధులకు, వితంతువులకు,చేనేత,బీడీ,గీత కార్మికులకు 4000 వికలాంగులకు 6000 రూపాయలు కండరాల క్షీణత మంచానికి పరిమితమై బాధపడుతున్న వారికి 15000 రూపాయలను పెంచుతానన్న ప్రభుత్వం ఇప్పటి వరకు 20 నెలలు గడుస్తున్న పెంచకపోవటం



తగదని రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ లు తక్షణమే పెంచాలని మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో సెప్టెంబర్ 03 న హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో నిర్వహించే పెన్షన్ దారుల మహాగర్జన విజయవంతంలో భాగంగా ఈ నెల 19న వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే పెన్షన్ దారుల సన్నాహక సదస్సుకు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు విచ్చేస్తున్న సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కట్ల రాజశేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, మాసాని గోపాల్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి, గోలి సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు,ఐత రాజు మాదిగ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు,ముత్యాల మల్లేష్ మాదిగ ఎంఎస్పి వర్ధన్నపేట మండల అధ్యక్షులు, వశపాక కుమార్ మాదిగ ఎన్ఎస్పి రాయపర్తి మండల అధ్యక్షులు, సీనపెల్లి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల అధికార ప్రతినిధి, చాడ కరుణాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షులు, దయ్యాల యాకయ్య వీహెచ్పీఎస్ మండల నాయకులు , తుమ్మల దయాకర్ గార్లు పాల్గొన్నారు.

# నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు : రెండోదశలో 476 పార్టీలను గుర్తించిన ఇసి

న్యూఢిల్లీ, **ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):**
చట్టబద్ధతను పాటించని రాజకీయ పార్టీలపై ఈసీ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్లు- కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇటీ-వల 334 పార్టీలను రద్దు చేసిన ఈసీ.. తాజాగా రెండో రౌండ్‌లో మరో 476 పార్టీలను గుర్తించి.. వాటిపై వేటు- వేసే ప్రక్రియను కొనసాగిస్తోంది. తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో ఏపీ నుంచి 17 పార్టీలు ఉండగా.. తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నట్లు- ఈసీ




పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల వ్యవస్థను పటిష్టం చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ పేర్కొంది. 2019 నుంచి ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనైనా పోటీ- చేయని రాజకీయ పార్టీలను గుర్తించి, జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు- తెలిపింది. ఇందులో భాగంగానే తొలి రౌండ్‌లో ఆగస్టు 9న 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా.. రెండో దశలో మరో 476 పార్టీలను గుర్తించినట్లు- వెల్లడించింది. తాము డీలిస్ట్ చేసిన పార్టీలేవీ.. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29సీ, 29బీ ఆదాయపన్ను చట్టం-1961, ఎన్నికల గుర్తులు ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని ఈసీ స్పష్టం చేసింది.

# తెలంగాణలో ఓటు చోరీపై జవాబివ్వాలి

## రాహుల్‌కు కెటిఆర్ డిమాండ్

హైదరాబాద్, **ఆగస్టు11(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ప్రభుత్వంపై మరోసారి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫైరయ్యారు. తెలంగాణలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఓటు- చోరీ చేశారన్నారు. ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో 'ఓటర్ చోరీ' జరిగిందంటూ నిరసన వ్యక్తం చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు పార్లమెంట్ నుండి ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఈ మార్చ్‌లో 25 ప్రతిపక్ష పార్టీల నుండి 300 మందికి పైగా ఎంపీలు పాల్గొన్నారు. ఈ ర్యాలీపై కెటిఆర్ స్పందిస్తూ.. కాంగ్రెస్ విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలపై రాహుల్ గాంధీని కెటిఆర్ నిలదీశారు.